క్లుప్తంగా

ఆక్రమణల తొలగింపు



మట్టిని తొలగింపును పర్యవేక్షిస్తున్న తహసీల్దార్

నరసన్నపేట: మండల కేంద్రంలోని పైడితల్లి ఆలయానికి వెళ్తున్న మార్గంలో గల ప్రభుత్వ స్థలంలో కొందరు ఆక్రమణదారులు వేసిన మట్టిని మంగళవారం అధికారులు తొలగించారు. సాక్షిలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ అనే శీర్షికన సోమవారం వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి తొలగింపు చర్యలు చేపట్టారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ ఎ.సింహాచలం సూచనలకు అనుగుణంగా పంచాయతీ సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. లక్షల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ స్థలాన్ని కొందరు తమ సొంత అవసరాలకు వినియోగించుకునేందుకు ప్రయత్నాలు చేయగా అధికారులు అడ్డుకున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీ రవీంద్రభారతి

నరసన్నపేట: ఎరువుల డీలర్లు వరి విత్తనాలను ఇష్టానుసారంగా, నాణ్యత లేనివి విక్రయాలు చేయవద్దని, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సర్టిఫికెట్ చేసిన విత్తనాలు మాత్రమే అమ్మకాలు చేయాలని స్థానిక ఏడీ రవీంద్రభారతి డీలర్లుకు ఆదేశించారు. నరసన్నపేటలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీలు చేశారు. విత్తనాల నాణ్యతలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక వ్యవసాయాధికారి కె.సునీత ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

సరుబుజ్జిలి: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ కోరారు. మండలంలోని రావివలసలో జగనన్న మాట–నాని అన్న బాట కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం 90 శాతం హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కె.వి.జి. సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, రావివలస, పాలవలస, పెద్దపాలెం సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జన మోహనరావు, సర్ధరి గురువులునాయుడు పాల్గొన్నారు.

నీట్ టాపర్‌కు అభినందన



వరుణ్‌చక్రవర్తిని అభినందిస్తున్న ఎస్‌బీఐ బృందం

పోలాకి: నీట్ టాపర్ బోర వరుణ్ చక్రవర్తికి స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రత్యేక అభినందనలు తెలిపింది. బ్యాంక్ రీజనల్ మేనేజర్ టి.రామమూర్తిరాజు ఆధ్వర్యంలో బృందం తోటాడ గ్రామానికి చేరుకుని వరుణ్‌ను సత్కరించారు. జాతీయ స్థాయిలో నంబర్ వన్ ర్యాంకర్‌కు ఎస్‌బీఐ తరఫున సత్కరించారు. యువత ఉన్నతస్థానాలకు చేరుకోవటానికి ఎస్‌బీఐ ఎడ్యుకేషన్ రుణాలు అందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. పోలాకి ఎస్‌బీఐ మేనేజర్ ఇ.సంధ్యారాణి, సిబ్బంది రమణమూర్తి, షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఉర్లాం పాఠశాలలో చేరాలి

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లస్ టూ (ఇంటర్ మొదటి సంవత్సరం) తరగతులు ప్రారంభమయ్యాయని, మరింత మంది విద్యార్థులు చేరి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి కోరారు. ఉర్లాం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు చింతు రామారావు, పొన్నాన దాలినాయుడు, లుకలాపు రవి పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

మెళియాపుట్టి: మండలంలోని నేలబొంతు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ సరోజిని మంగళవారం తనిఖీ చేశారు. మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. మరుగుదొడ్లు, తరగతిగదులను పరిశీలించారు. వంటగదిని పరిశీలించి సరుకుల నిల్వ, నాణ్యతను పరిశీలించారు. అనంతరం అనంతగిరి పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. గొడ్డ గ్రామంలో పలువురు రైతులకు పంటసాగు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో జగనన్న సురక్షపై వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. ఎంఈఓ దానకర్ణుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు–నేడుతో..

బాగుబడింది



రావిచెంద్రి ప్రాథమిక పాఠశాలలో గోడలపై ఆకట్టుకునే బొమ్మలు



నాడు-నేడులో అభివృద్ధి చెందిన కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాల

- రెండు విడతల్లో 28 పాఠశాలల్లో నాడు–నేడు పనులు
- మొదటి విడత పనులు పూర్తి
- రెండో విడతలో జరుగుతున్న అభివృద్ధి పనులు
- రెండు విడతల్లో ఇప్పటి వరకు ఖర్చు చేసిన నిధులు రూ.423.80 కోట్లు
- ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో సంతోషం

ఎల్.ఎన్.పేట: విద్యార్థులు రోజూ బడికి వెళ్లాలంటే ఆహ్లాదకరమైన వాతావరణం, అన్ని మౌలిక సౌకర్యాలూ ఉండాలి. అందుకు తగినట్లే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మనబడి–నాడు–నేడు పథకం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెచ్చింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులు కలలు కనే రోజుల నుంచి మా ఊరి బడిలో చదివించాలనే రోజులు ప్రస్తుతం వచ్చాయి.

ఎల్.ఎన్.పేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు..	
మొత్తం పాఠశాలలు	47
ప్రాథమిక పాఠశాలలు	33
ప్రాథమికోన్నత పాఠశాలలు	08
జెడ్పీ ఉన్నత పాఠశాలు	05
కేజీబీవీ	01
నాడు–నేడు ఫేజ్–1లో ఎంపిక చేసిన పాఠశాలలు	16
ప్రభుత్వ మంజూరు చేసిన నిధులు	రూ.303.82 కోట్లు
ఖర్చు చేసిన నిధులు	రూ.301 కోట్లు
నాడు–నేడు ఫేజ్–2లో ఎంపిక చేసిన పాఠశాలలు	12
ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు	రూ.433 కోట్లు
ఖర్చు చేసిన నిధులు	రూ.122.80 కోట్లు
(ఫేజ్–2 నాడు–నేడు పనులు ఇంకా కొన్నిచోట్ల జరుగుతున్నాయి)	

పాఠశాలలకు కొత్తరూపు..



నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు జీవం పోశారు. శిథిలమైన, పెచ్చులూడి పడేలా, కిటికీలకు తలుపుల్లేక, సరైన నల్లబల్లలేని దుస్థితి నుంచి ఇప్పుడు అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలలు రూపుదిద్దుకున్నాయి. బడిలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయలకు, బోధనేతర సిబ్బందికి కనీస సౌకర్యాలు ఉండేవి కావు. ప్రభుత్వ బడులకు ఈ దుస్థితి ఏప్పుడు మారుతుందా? అని ఎదురు చూసే రోజుల నుంచి ఇలాంటి పాఠశాలలు ఏర్పడ్డాయని గొప్పగా చెప్పుకునే రోజులు వచ్చాయి. సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో అతి తక్కువ రోజుల్లోనే ఎంతో అభివృద్ధిని చూశాం. – ఎంకె మిశ్రో, లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, ఎల్.ఎన్.పేట

సకల సౌకర్యాలు..



ఈయన పేరు అశోక్ పాణిగ్రహి. ప్రభుత్వ పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, లక్ష్మీనర్సుపేట గ్రామం. ఈయన చదువుకునే రోజుల్లో వర్షం పడితే బడి గదుల్లోకి వర్షం నీరు చేరిపోయేది. తరగతి గదిలోకి నీరు రావటంతో ఆరోజు పాఠశాలలకు సెలవు ఇచ్చేవారు. పాఠశాలకు రక్షణ ఉండేంది కాదు. పశువులు, గొర్రెలు బడిలోకి వచ్చేవి. నాడు–నేడు పథకంలో పాఠశాలల రూపురేఖలే మారిపోయాయి. చుట్టూ రక్షణ గోడ, చూసేందుకు అందంగా కనిపించే పెయింటిగ్స్, విద్యార్థులు, ఉపాధ్యాయలకు అన్ని సౌకర్యాలు ప్రస్తుతం ఉన్నాయి. మా ఊరి బడి బాగుందని గర్వంగా చెప్పుకునే రోజులు తెచ్చిన సీఎం జగనన్నకు అభినందనలు తెలియజేస్తున్నారు.

థాంక్యూ జగన్ సార్..



ఈ విద్యార్థిని పేరు గంగరావు భాను. 8వ తరగతి, శ్యామలాపురం ఆర్‌ఆర్ కాలనీ. కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతోంది. బడి గోడలపై బొమ్మలు ఆకట్టుకునేలా ఉన్నాయి. సరదాగా.. ఆటలాడుకునేలా పాఠాలు చెపుతున్న టీచర్లున్నారు. చదువంటే భయపడే రోజుల నుంచి సరదాగా నేర్చుకునే రోజులు వచ్చాయి. బడిలో తాగేందుకు నీరు, కూర్చునేందుకు బెంచీలు, గదుల్లో ఫ్యాన్లు, ఉదయం రాగి జావ, మధ్యాహ్నం రుచికరంగా భోజనం, చెక్కీలు.. ఇలా చెప్పలేని ఆనందం కలుగుతుంది. బూట్లు, యూనిఫాం, పుస్తకాలు, నోట్స్ అన్నీ ఇచ్చారు. అమ్మా, నాన్నల కంటే జగనన్న మా చదువుల కోసం ఎన్నో ఇస్తున్నారు. థాంక్యూ జగన్ సార్..

మౌలిక వసతులతో గ్రామాల అభివృద్ధి



ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, గ్రామస్తులు

జలుమూరు: గ్రామాల్లో రోడ్లు, పరిపాలన భవనాలు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తున్నట్లు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. రాణలో గడపగడపకు మన ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డును మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతించారు. ఎంపీపీ వాన గోపి, వ్యవసాయ మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు దుంగ ప్రసాద్, తర్ర జీవరత్నం, మూకల్ల సత్యం, పార్టీ మండల కమిటీ అధ్యక్షులు కనుసు సీతారాం, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి విఠలరావు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష

నరసన్నపేట: జగనన్న సురక్ష అమలులో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేటలో ఈ కార్యక్రమంపై అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీఓ మధుసూదనరావు మంగళవారం నిర్వహించారు. దీంట్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. గ్రామ వలంటీర్లు వారి పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవాలన్నారు. ప్రత్యేకాధికారి కవిత, ఎంపీపీ ఆరంగి మురళి, తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీఓ మధుసూదనరావు, సర్పంచ్ బూరల్లి శంకర్ పాల్గొన్నారు.

1 నుంచి జగనన్న సురక్ష క్యాంప్‌లు

పాతపట్నం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష క్యాంపులను గ్రామాల్లో జూలై ఒకటో తేదీ నుంచి నిర్వహిస్తామని ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్ మంగళవారం తెలిపారు. తహసీల్దార్ కె.రవిచంద్ర, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా ఒక టీం, ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్ బి.ప్రసాద్ మరో టీంగా ఉంటారన్నారు. 1న చంగుడి సచివాలయం, 3న తిడ్డిమి, 4న పెద్దలొగిడి, 5న ఏ.ఎస్.కవిటి, 6న బద్దుమర్రి, 7న తెంబూరు, 10న గంగువాడ, 11న సింగుపురం, 12న బూరగాం, 13న తీమర, 14న రొంపివలస, 15న సీది,17న కొరసవాడ, 18న ఆర్.ఎల్.పురం, 19న పాతపట్నం–1, 20న కాగువాడ, 21న పాతపట్నం–3, 22న పాతపట్నం–2 గ్రామ సచివాలయాల్లో క్యాంప్‌లు ఉంటాయన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

సరుబుజ్జిలి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి గ్రామ సచివాలయం కోఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ తెలిపారు. సింధువాడ గ్రామ సచివాలయంలో ఈ కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించారు. గ్రామవలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సర్వేచేసి సమస్యలను గుర్తించాలన్నారు. ఈఓపీఆర్డీ ఆనందరావు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

పాలపోలమ్మను దర్శించుకున్న స్పీకర్

- ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం



పాలపోలమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణి దంపతులు

ఆమదాలవలస: ఆమదాలవలస గ్రామదేవత పాలపోలమ్మ అమ్మవారిని స్పీకర్ తమ్మినేని సీతారాం, వాణి దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ గౌరవ అధ్యక్షునిగా స్పీకర్ ప్రమాణ స్వీకారం చేశారు. కొంతమంది కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. స్పీకర్ దంపతులకు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

దేవాలయాన్ని రాజకీయ వేదికగా వాడుకోవడం తగదు..

దేవాలయాన్ని కూడా ప్రతిపక్ష పార్టీ నేత రాజకీయ వేదికగా వాడాలనుకోవటం సరికాదని స్పీకర్ అన్నారు. దేవాలయం అభివృద్ధికి తాను కృషి చేస్తే.. విరుద్ధంగా మాట్లాడటం సరికాదన్నారు. పాలపోలమ్మ తల్లిని రాజకీయ వస్తువుగా భావిస్తే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రతిపక్ష నేత కూన రవికుమార్ చేసిన ఆరోపణలు నిజమై ఉంటే.. తన కుమారుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చిరంజీవి నాగ్ చేసిన సవాల్‌ను ఎందుకు స్వీకరించలేకపోయారని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం వంటిది అన్నారు. హుందాతనంతో రాజకీయాలు చేయాలన్నారు.

అన్నదాన కార్యక్రమం..

ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్పీకర్ దంపతులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. వైఎస్సార్ సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొడుగు శ్రీను, ఆలయక కమిటీ అధ్యక్షుడు కూన బాలకృష్ణ, సభ్యుడు బలివాడ రాజేష్ శర్మ, జె.కె.వెంకు బాబు, కె.శ్యాంప్రసాద్, గుడ్ల బాబు, బొడ్డేపల్లి జోగారావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నీలమణిదుర్గ అమ్మవారి పండగ



ముర్రాటలతో బయలుదేరిన మహిళలు

కొత్తూరు: మండల కేంద్రంలోని మేదరి వీధిలో నీలమణిదుర్గ అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జరిగాయి. మహిళలు ఘటాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి చల్లదనం చేశారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

వైభవంగా గ్రామదేవత ఉత్సవం



ఘటాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

సారవకోట: మండలంలోని అలుదు పంచాయతీ వడ్డినవలసలో మంగళవారం భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత ఉత్సవం నిర్వహించారు. మహిళలంతా ఘటాలతో గ్రామదేవత ఆలయానికి వెళ్లి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

జలుమూరు: స్వయం శక్తి సంఘాల సభ్యుల మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వైఎస్సార్ చేయూత డీపీఎం చింతాడ రామ్మోహన్ రావు అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సంఘాల ప్రతినిధులతో మంగళవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి వినియోగంతోపాటు రికవరీ, తీసుకున్న రుణాల చెల్లింపులు, చిరు వ్యాపారాల టర్నోవర్‌పై అడిగి తెలుసుకున్నారు. ఏసీ కొండలరావు, ఏపీఎం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

సారవకోట: విద్యార్థులు ఇంటి వద్ద చదివేలా తల్లిదండ్రులు చూడాలని ఎంఈఓ ఎం.వి.రమణ అన్నారు. సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. సర్పంచ్ శంకరబాబు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, హెచ్‌ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ పేదలకు వరం

బూర్జ: మండలంలోని వావాం పంచాయతీ వువ్వపేటలో బూర్జ ప్రాథమి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 65 మందికి వైద్య పరీక్షలు చేపట్టారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక రోగులను పరిశీలించి మందులు అందజేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



నరసన్నపేట: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారుడికి అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ స్పందన

ఆమదాలవలస రూరల్: ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో నెల్లిపర్తి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నాలుగేళ్ల పాలనలో జగనన్న గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇంటి వద్దకే సచివాలయ పాలన తీసుకువచ్చి పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే అధికారులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా పరిపాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లోనూ ఆదరించాలని కోరారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఏపీఎం పైడి కూర్మారావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, వీఏఏ పేడాడ సాయితేజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం..

నరసన్నపేట: పేదల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. లుకలాంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతో మెరుగయ్యాయన్నారు. కొన్ని పత్రికలు, ప్రతిపక్షం అభూత కల్పనలు చేస్తూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. టీడీపీ హయాంలోనే శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. టీడీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యేకు లుకలాం సర్పంచ్ శానాపతి శ్రీను (తవిటినాయుడు), మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చింతల సత్యవతి ఆహ్వానించి సత్కరించారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సర్పంచ్‌లు యాబాజి రమేష్, పుట్టా ఆదిలక్ష్మి, పోలాకి నర్సింహమూర్తి, సొసైటీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి కిడ్నీ రోగుల సమస్యలు



మంత్రి ధర్మాన ప్రసాదరావుకు సమస్యను వివరిస్తున్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు

కొత్తూరు: మండలంలోని దిమిలి గ్రామంలో ఎక్కువ సంఖ్యలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారి సమస్యను మంత్రి ధర్మాన ప్రసాదరావుకు శ్రీకాకుళంలోని ఆయన నివాసంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మంగళవారం తీసుకువెళ్లారు. ఇప్పటికే పలువురు కిడ్నీ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంత మందికి డయాలసిస్ కోసం పింఛన్‌లు అందిస్తున్నప్పటికీ.. మరికొంత మందికి మంజూరు కాలేదన్నారు. పింఛన్‌లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ కిడ్నీ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సవర రమేష్, ఎల్.కృష్ణ, బర్రి గోవింద, మోహనరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బాలలతో పనిచేయిస్తే కఠిన చర్యలు

ఆమదాలవలస: బాలలతో పనిచేయిస్తే అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆమదాలవలస సివిల్ జడ్జి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. మంగళవారం పట్టణంలోని దుకాణాలకు వెళ్లి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వంతోపాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఆదుకుంటున్నాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

బూర్జ: ప్రతి ఉద్యోగికి విధుల్లో నిర్వహించిన మంచి సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీపీ కర్నేన దీప అన్నారు. మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఇటీవల మండలానికి వచ్చిన, బదిలీ అయిన ఉద్యోగులతో మంగళవారం ఆత్మీయ సభ నిర్వహించారు. మండలానికి ఇటీవల వచ్చిన ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, ఇప్పటివరకు ఈఓపీఆర్డీగా విధులు నిర్వహించి పదోన్నతిపై పొందూరు మండలానికి ఎంపీడీఓగా వెళ్లిన ఎస్.హరిహరరావు, బూర్జ ఎంపీడీఓగా విధులు నిర్వహించి లావేరు ఎంపీడీఓగా బదిలీపై వెళ్లిన కె.సురేష్ కుమార్‌ను సన్మానించారు. తహసీల్దార్ ఎస్.రమణారావు, అధికారులు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, సర్పంచ్ అనురాధ పాల్గొన్నారు.

అండర్ పాసేజ్ పనులు ప్రారంభం

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయం కూడలిలో హైవే ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా అండర్ పాసేజ్ పనులు మంగళవారం ప్రారంభించారు. టెక్కలి రోడ్డు నుంచి వచ్చే వాహనాలు రాకపోకలకు ఫ్లైఓవర్ కింద పాసేజ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పాతపట్నం నుంచి నేరుగా టెక్కలి, కొరసవాడ నుంచి టెక్కలి వైపు వెళ్లడానికి అండర్ పాసేజ్ ఉపయోగపడుతుందని, అలాగే రైల్వే ట్రాక్ వద్ద కూడ అండర్ పాసేజ్ ఏర్పాటు చేయనున్నామని హైవే అధికారులు తెలిపారు. జాతీయ రహదారి పనుల్లో భాగంగా ఫ్లైఓవర్ పనులు చేస్తున్నామని, అందులో భాగంగా అమ్మవారి ఆలయం వద్ద ఫ్లైఓవర్ పనులు, అండర్ పాసేజ్ పనులు చేస్తున్నారు.

తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

పాతపట్నం: విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా తీసుకోవాలని హెచ్‌ఎంలు బి.రామమూర్తి, కుమారస్వామి అన్నారు. మండలంలోని పెద్దసీది, రొంపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంల ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో మంగళవారం సమావేశాలు నిర్వహించారు. బూరగాం ఎం.పి.యూపీ పాఠశాలలో హెచ్‌ఎం బి.దేవి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ విద్యకు మంచిరోజులు

పోలాకి: రాష్ట్రంలో చాలాకాలం తరువాత ప్రభుత్వ విద్యకు మంచిరోజులు వచ్చాయని విశ్రాంత ఉపాధ్యాయుడు, సుసరాం సర్పంచ్ దుంపల ఆనందరావు అన్నారు. మంగళవారం పోలాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎంఈఓ లింగరాజు, హెచ్‌ఎం నిర్మలాకుమారి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

ఎల్.ఎన్.పేట: విద్యాభివృద్ధిలో గ్రామస్తులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని ఎంఈఓ కె.చంద్రమౌళి అన్నారు. కొమ్మువలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన ఎ.సంజీవిని అనే విద్యార్థికి సరుబుజ్జిలి మండలానికి చెందిన ఆస్కార్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగు సత్యనారాయణ రూ.5 వేల చెక్కును అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన

సరుబుజ్జిలి: సర్కారు పాఠశాలల్లో చదువుకున్న వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. పదో తరగతిలో 573 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన రొట్టవలస జెడ్పీ హైస్కూల్ విద్యార్థి గేదెల రోజారాణికి ఆస్కార్ ఎన్‌జీఓ చైర్మన్ బొంగు సత్యనారాయణ సమకూర్చిన రూ.10 వేల నగదు బహుమతి అందజేశారు. సర్పంచ్ భద్రమ్మ పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

కొత్తూరు: పేదరికం చదువుకు అడ్డు కాకూడదన్న ఆలోచనతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమ్మఒడి, విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక తదితర పథకాలు అమలు చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు త్రినాథరావు, కడుము జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తిరుమలరావు అన్నారు. మండలంలోని కుంటిభద్ర కాలనీ, కడుము జెడ్పీ ఉన్నత పాఠశాల, గులివిందలపేటతోపాటు పలు పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు నిర్వహించారు.